తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
04 నవంబర్ 2025
పేజీలు : 8
Follow :

## బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో అదనపు తహసిల్దార్ కు వినతిపత్రం



**సుల్తానాబాద్, నవంబర్ 3 (జనంసాక్షి):** బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం అదనపు తహసిల్దార్ అన్నపురెడ్డి రాకేష్ కు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి, ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కో కన్వీనర్ ఆరేపల్లిజై కార్ బాబు, మాతంగి రేవంత్, పొన్నం చంద్రయ్య గౌడ్, న్యాతరి శ్రీనివాస్, క్యాదాసి రమేష్ సంకెనపల్లి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీసీలకు 42% విద్య ఉద్యోగాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు.రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో 9వ షెడ్యూల్ లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. 42 శాతం రిజర్వేషన్లలో ఉప వర్గీకరణ చేసి, అత్యంత వెనుక బడిన వర్గాలకు సామాజిక న్యాయాన్ని అందించాలన్నారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకారం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ప్రతి సంవత్సరం, 20వేల కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించిన, 9200 కోట్లలో కేవలం, 2068 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు.విద్యా ఉపాధి ఆర్థిక అభివృద్ధి కోసం 40,000 కోట్లు తక్షణమే ఖర్చు చేసి, కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని కోరారు. అన్ని నామినేటెడ్, కమిషన్ బోర్డులలో, సలహా మండలలో 90% బీసీ ఎస్సీ ఎస్టీలకు ప్రాతినిధ్యం కల్పించాలని మాతంగి రేవంత్, ఆరేపల్లి జైకర్ బాబు,న్యాతరి శ్రీనివాస్, పొన్నం చంద్రయ్యగౌడ్, సంకెనపల్లి లక్ష్మయ్య,క్యాదాసి రమేష్ డిమాండ్ చేశారు.

## బాబోయ్,సుల్తానాబాద్ చెరువులో కొండచిలువ

❍ 10 నుండి 15 అడుగుల పొడవు



**సుల్తానాబాద్,నవంబర్ 03 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని పెద్ద చెరువు లో సోమవారం అతి పెద్ద కొండచిలువ దర్శనమిచ్చింది.జాలర్లు ఏర్పాటుచేసిన వలకు చిక్కడంతో ఒకేసారి నివ్వె ర పోయారు.స్థానిక చెరువులో చేపల వేట కోసం మత్తడి సమీపన చేపలు బయటకు వెళ్లకుండా జాలర్లు అడ్డుగా జాలిని ఏర్పాటు చేయగా, చెరువులో సంచరిస్తున్న 10 నుండి 15 అడుగులు గల అతిపెద్ద కొండచిలువ జాలర్ల జాలికి చిక్కుకొని ఉండడంతో గమనించిన జాలర్లు అప్రమత్తమయ్యారు. చెరువులో చాపల వేటకు వెళ్లే జాలర్లు అప్రమత్తంగా ఉండాలని చెరువులో గతంలో అనేకమార్లు కొండచిలువలు సంచరించిన దాఖలాలు ఉన్నాయని పెద్దపెద్ద కొండచిలువలు ఉండడంతో వేటకు వెళ్లే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకొని చాప లను వేటాడాలని గంగపుత్ర సంఘం నాయకులు పేర్కొన్నారు.

## ఓదెల కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో
## 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తహసీల్దార్లకు వినతిపత్రం అందజేత



**సుల్తానాబాద్,అక్టోబర్ 03(జనంసాక్షి) :** బీసీలకు 42% రిజర్వేషన్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం ఓదెల మండల తహసిల్దార్ కదిరే ధీరజ్ కు, కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీష్ రావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జేఏసీ జిల్లా కో కన్వీనర్ ఆరేపల్లి జైకర్ బాబు, మాతంగి రేవంత్, క్యాదాశి రమేష్, ఆషాడం ముఖేష్ తదితరులు మాట్లాడుతూ శీతాకాల పార్లమెంటు సమావేశాలలో 42% బీసీలకు విద్య ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు కోసం 9వ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలన్నారు. అమలు చేసేంతవరకు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతాయని హెచ్చరించారు.

## రాజన్న, భీమన్న ఆలయాల్లో కార్తీక శోభ



**వేములవాడ, నవంబర్ 3 (జనంసాక్షి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వద్ద కార్తీక మాసం సందడి నెలకొంది. రెండవ కార్తీక సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ భారీగా పెరిగింది. ముఖ్యంగా అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. కార్తీక మాస సోమవారం స్వామివారికి, అనుబంధ పరివార దేవతలకు ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, లింగార్చనలు ఘనంగా నిర్వహించారు. భక్తులు తమ భక్తి శ్రద్ధలతో స్వామివారి ప్రీతిపాత్రమైన కోడెమొక్కులు, అభిషేకాలు, అన్నపూజలు, నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాలు, లింగార్చనలు వంటి వివిధ సేవల్లో పాల్గొన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.మధ్యాహ్నం వరకు దేవస్థానం ఆర్థిక సేవలు గణనీయంగా నమోదయ్యాయి. సోమవారం రోజు కోడెమొక్కులు 4680, నిత్య కళ్యాణాలు 83, సత్యనారాయణ స్వామి వ్రతాలు 16, అభిషేకాలు 26, మహాలింగార్చనలు 3, కుంకుమ పూజలు 14, స్వామి వారి పెద్ద సేవ పల్లకి 26, ఆకుల పూజ 1,గా నమోదు అయ్యాయినీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అధికారులు వెల్లడించారు.



## నవీన్ యాదవ్ గెలుపు కోసం
## ఎస్సి మైనార్టీ విభాగం కృషి

**సుల్తానాబాద్,అక్టోబర్ 03(జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి, నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేస్తామని పెద్దపల్లి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అక్బర్ అలీ స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాదులో జరిగిన సన్నాక సమావేశంలో నవీన్ యాదవ్ సతీమణి వర్ష తో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అక్బర్ అలీ ,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రచారంలో తీసుకోవాల్సిన వివిధ అంశములపై చర్చించారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన
## మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు

**సుల్తానాబాద్,అక్టోబర్ 03(జనంసాక్షి) :** మండలంలోని చిన్నకల్వల వెంకటేశ్వర జిన్నింగ్ మిల్లులో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ సుల్తానాబాద్ మార్కెట్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర జిన్నింగ్ మిల్లులో ఏర్పాటుచేసిన సి సి ఐ ద్వారా ఏర్పాటుచేసిన, పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, మార్కెట్ కార్యదర్శి నారా మనోహర్, రైతు సెల్ మండల అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నేత పన్నాల రామన్న,మాజీ సర్పంచ్ లు పన్నాల తిరుపతి, ఎరుకొండ రమేష్ తో పాటు రైస్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి, వెంకటేశ్వర జిన్నింగ్ మిల్ వ్యాపారి శ్రీనివాసరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## నష్టపోయిన పంటల వివరాలు సేకరిస్తున్న
# ఏఈఓ,రెవిన్యూ అధికారులు
### రైతు భరోసా యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు..



చిగురుమామిడి అక్టోబర్ 3 (జనంసాక్షి): తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన వరి పంటలను వ్యవసాయ శాఖ అధికారులు అన్ని గ్రామాల్లో సర్వే చేస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి మల్లేశం తెలిపారు. రైతు భరోసా యాప్ ద్వారా జిపిఎస్ తో అనుసంధానించబడిన క్షేత్రస్థాయి ఫోటోల ద్వారా పంట నష్టాన్ని ఆన్లైన్లో నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు.పంటలు నష్టపోయిన ప్రతి రైతు పంట క్షేత్రాలకు రెవెన్యూ,క్లస్టర్ వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు వారి లాగిన్ లో సర్వే వివరాలు అప్లోడ్ చేస్తారని పేర్కొన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు వ్యవసాయ శాఖ అండగా ఉండి వారి పంట క్షేత్రాలకు వెళ్లి ఆన్లైన్లో వివరాలను నమోదు చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని ఏవో మల్లేశం తెలిపారు.రైతులు నష్టపోయిన పంట వివరాలను ఆయా గ్రామాల క్లస్టర్ ఏఈఓ లకు సమాచారం అందించాలని వారు కోరారు.గ్రామాల్లో పంట పొలాల వద్ద సర్వేలు జరుగుతున్నాయని రైతులు గమనించాలని కోరారు.

## 6,7 తేదీల్లో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపెయిన్



**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 03 (జనంసాక్షి)** : సింగరేణి ఆర్జీ-2 ఏరియాలో బొగ్గు గనుల భవిష్య నిధి సంస్థ (డీఎల్‌సీ) ఆధ్వర్యంలో నవంబర్ 6,7 తేదీల్లో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు ఆర్జీ-2 అధికార ప్రతినిధి పీ. అరవింద్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన పెన్షనర్ల సౌలభ్యం కోసం, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (బొగ్గు గనుల భవిష్య నిధి సంస్థ), గోదావరఖని ప్రాంతీయ కార్యాలయం, నవంబర్ 2025 లో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ (డీఎల్‌సీ) క్యాంపెయిన్ (ప్రచారం) 4.0 ని ప్రారంభిస్తోందని తెలిపారు. పెన్షనర్ల తమ లైఫ్ సర్టిఫికేట్లను డిజిటల్‌గా సమర్పించడాన్ని సులభతరం చేయడం ఈ ప్రచారం చేస్తోందన్నారు. ఈ క్యాంపెయిన్ క్రింద నవంబర్ 6 మరియు 7వ ఆర్జీ-2 కార్యాలయంలోని కమ్యూనికేషన్ సెల్ నందు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంపీఎఫ్ కార్యాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారనీ వారికి కావలసిన ఇంటర్ నెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో పాల్గొనదలిచిన పెన్షనర్లు తమ డిజిటల్ సర్టిఫికేట్లను చేయించుకొనుట కొరకు వారి పీపీఓ, ఆధార్ కార్డ్, బ్యాంకు పాస్ బుక్, మొబైల్ నంబర్లను తీసుకొని నవంబర్ 6,7 తేదీల్లో ఆర్జీ-2 కార్యాలయంలోని కమ్యూనికేషన్ సెల్ నందు అందుబాటులో ఉండే సీఎంపీఎఫ్ సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.

## రీజినల్ స్థాయి హాకీ పోటీల్లో ఆర్జీ-1 జట్టు విజేత



**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 03 (జనంసాక్షి) :** సింగరేణి వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం అబ్దుల్ కలాం క్రీడా మైదానంలో హాకీ రీజినల్ పోటీలు జరిగాయి. ఇందులో పోటీల్లో ఆర్జీ-1, ఆర్జీ-2 జట్లు పోటీల్లో తలపడగా ఆర్జీ-2 జట్టు పై 3-2 గోల్స్ సాధించి ఆర్జీ-1 ఏరియా జట్టు విజేతగా నిలిచింది. ఇరు జట్ల నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఆర్జీ-1 ఏరియాలో జరిగే కంపెనీ స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-1 క్రీడల సూపర్‌వైజర్ హెచ్. రమేష్, ఆర్జీ-2 క్రీడల సూపర్‌వైజర్ నరేందర్ రెడ్డి, కోఆర్డినేటర్స్ ఎస్. సత్యనారాయణ, సీహెచ్. కిషోర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ముత్తారం సెప్టెంబర్ 03(జనంసాక్షి)** ముత్తారం మండలం సీతంపల్లి గ్రా మానికి చెందిన కూరాకుల పెద్ద ఓదెలు ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు .సోమవారం బాధిత కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లి మృతుని చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుం బ సభ్యులతో మాట్లాడారు.మృతికి కారణాలు తెలుసుకొని ఓదార్చారు.బాధిత కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి,మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, ముత్తారం మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు, కూరాకుల ఓదెలు తోపాటు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## హరీష్ రావును పరామర్శించిన కూర సావిత్రి



**ముస్తాబాద్ నవంబర్ 3( జనం సాక్షి)**మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి కీ.శే. సత్యనారాయణ రావు ఇటీవల స్వర్గస్థులవగా వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించి.మహిళా నాయకురాలు కుర్ర సావిత్రి,శ్రీమతి,అనిత రెడ్డి, షేకర భేగాం,నిర్మల శర్మ, సంగీత, అర్చన తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా భీమన్న దేవుని కళ్యాణం



**ఆర్మూర్, నవంబర్ 3 (జనంసాక్షి):** ఆర్మూర్ పట్టణం పెర్కిట్ లో భీమన్న ఆలయంలో అంగరంగ వైభవంగా భీమన్న దేవుని కళ్యాణోత్సవం నాయక్ పోడ్ అధ్యక్షులు మూడ అశోక్ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరిగింది. భీమన్న 16వ వార్షికోత్సవంలో భాగంగా సోమవారం వేకువ జామున ఒంటిగంటకు భీమన్న దేవునిక ళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అగ్నిగుండం ఏర్పాటు చేసి నాయకపోడు కులస్తులు దేవున్నీ స్మరిస్తూ నిప్పులపై నడిచారు. పసుపుతో బండారి బసంతం చేశారు. నాగవెల్లి, యజ్ఞం చేశారు. గ్రామంలోని కులస్తులందరూ కలిసి పూజలు చేసి మొక్కులు మొక్కరు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజలలో కులస్తులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకుడు, సొసైటీ డైరెక్టర్ మానేటి లింబాద్రి ఆలయానికి వచ్చి భీమన్న దేవునికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మూడ భాస్కర్, గౌరవ అధ్యక్షులు మూడ గంగాధర్, కార్యదర్శి మూడ మహేష్, కుల పెద్ద కంచు చిన్న ముత్తన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిలో సామాన్ కాల్ బూడిదయింది



**ముస్తాబాద్ నవంబర్ 3 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామం దోనుకుల భూమయ్య పెంకుటిలు కాలినట్లు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం. ఇంటిలో దేవునికి పూజ గదిలో దీపం పెట్టి బయటకు వెళ్లడం జరిగింది. కొద్ది గంటల్లోనే అకస్మాత్తుగా ఇంటి నుండి పొగ రావడంతో చుట్టుపక్కల వాళ్ళు ఉంటే యజమానికి సమాచారం ఇవ్వ డంతో వెంటనే మంటలను నీళ్లతో ఆర్పడం జరిగింది. ఇంట్లో ఉన్నటువంటి సామాన్లు పూర్తిగా కాలి బూడిద అయ్యాయి 50వేల నష్టం వాటిలినట్లు గ్రామస్తులు తెలిపారు.

## గోదావరిలో యువకుడి గల్లంతుపై మాజీ ఎమ్మెల్యే ఆరా



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని గోదావరినదిలో యువకుడి గల్లంతుపై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరా తీశారు. మంథని పట్టణానికి చెందిన రావికంటి సాయి గోదావరినదిలో స్నానం చేసేందుకు నదిలో దిగి గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్నమంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ యువకుడు గల్లంతైన గోదావరినది తీరాన్ని సందర్శించి పరిస్థితిని పర్యవేక్షించారు. యువకుడు నదికి ఎందుకు వచ్చాడని తెలుసుకున్న ఆయన యువకుడి కుటుంబసభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అలాగే గాలింపు చర్యలు చేపట్టిన అధికారులు, సిబ్బందితో మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గాలింపు చర్యలు మరింత ముమ్మరం చేయాలని రెస్క్యూ టీం సిబ్బందిని కోరారు.

## అంగన్ వాడి కేంద్రాలకు కుర్చీలు అందజేత

**పిట్లం నవంబర్ 03(జనం సాక్షి)**పిట్లం మండల పరిధిలోని సోమవారం నాడు నాగంపల్లి గ్రామం మరియు నాగంపల్లి తండా, అంగన్ వాడి కేంద్రాలకు పిట్లం లయన్స్ క్లబ్ తరఫున లయన్ సోనీ అలియాస్ వర్షిత ఆమె సొంత నిధులతో ఆ అంగన్ వాడి కేంద్రాల టీచర్లకు కుర్చీలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ డిస్టిక్ చైర్మన్ కిషన్, లయన్స్ కార్యదర్శి బాలు, కోశాధికారి మారుతి రెడ్డి, అంగన్ వాడి టీచర్స్ అనురాధ, మంజుల, సునీత, ఆశ వర్కర్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శలు



మంథని, (జనంసాక్షి) : మంథని పట్టణంలోని పద్మశాలి విధిలో మాజీ సర్పం చ్ ఓడ్నాల శ్రీనివాస్ తండ్రి చిన్న మల్లయ్య మరణించగ వారి పార్థీ వ దేహాన్ని కి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సోమవారం పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. గుంజపడుగు గ్రామంలో ముచ్చకుర్తి రాజమ్మ ఇటీవల మరణించగ పుట్ట మధు వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుం బాన్ని పరామర్శించారు. అలాగే కమాన్ పూర్ మండలం జూలపల్లి శివా రులోని ముల్కలపల్లి సోలార్ ప్లాంట్ వద్ద ఆదివారం రాత్రి సింగరేణి కోల్ కారిడార్ రహదారి పై జరిగిన ప్రమాదంలో సెంటినరీ కాలనీ కి చెందిన ఆర్జి - 3 ఓసిపి -1 , సిహెచ్ పీ లో కార్మికుడు అంకతి సంతోష్ కుమార్ మరణించగ పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి లో సంతోష్ కుమార్ పార్థీవ దేహాన్ని పుట్టమధుపరిశీలించినివాళులుఅర్పించి,వారికుటుంబాన్నిపరామర్శించారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

### బీసీ సంఘాల నాయకులు తాసిల్దార్ కు వినతి



**తంగళ్ళపల్లి నవంబర్ - 03(జనం సాక్షి).**బీసీలకు 42 శాతం విద్య, ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ బిల్లును, కామరెడ్డి బిసి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని తంగళ్ళపల్లి మండల తాసిల్దార్ కు మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామ గౌడ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు అమలుపరచలేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే బీసీలకు విద్య, ఉద్యోగాలు స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ఆమోదించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య, కోడం రమేష్, తేంబరవేణి వేణు, ముంద్రాయి దేవేందర్, గొల్లపల్లి మచ్చేందర్, అలకుంట దుర్గయ్య, సిహెచ్ భాస్కర్, వోల్లపు బాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన బోరుకు భూమి పూజ నిర్వహించిన బిజెపి నాయకులు



**తంగళ్ళపల్లి నవంబర్ - 03(జనం సాక్షి).**తంగళ్ళపల్లి మండలం, రామచంద్రపురం గ్రామ ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నూతన బోరు వేసేందుకు నిధులు మంజూరు చేశారు. మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి బోరు పాయింట్ వద్ద భూమి పూజ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో ఎక్కడ నీటి ఎద్దడి ఉన్న కేంద్ర మంత్రి నిధులతో అక్కడ నూతన బోరు బావులు వేసి ప్రజల నీటి అవసరాలు తీరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు, ప్రధాన కార్యదర్శి రాజు, సందీప్, నాయకులు ముత్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మత్స్య కార్మిక కుటుంబాల అభ్యున్నతే లక్ష్యం



**జిల్లాలో 1కోటి48 లక్షల పిల్లలు విడుదల చేస్తాం**
**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**మల్కపేట రిజర్వాయర్ లో ఉచిత చేపపిల్లల విడుదల**
**హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగర్వాల్**

కోనరావుపేట(జనంసాక్షి): మత్స్య కార్మిక కుటుంబాల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో మల్కపేట రిజర్వాయర్ లో ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత్స్యకారులకు 100% సబ్సిడీతో ఉచిత చేప బిల్లులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని యజ్ఞంలా నిర్వహిస్తున్నారని తెలిపారు. చేపలను తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. మత్స్యకారులు అన్ని అవకాశాలను అందిపుచ్చుకోనికి ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని 456 చెరువుల్లో రూ. కోటి 78 లక్షల విలువైన 1కోటి 48 లక్షల చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువుల్లో నిర్వహించనున్నామని తెలిపారు. మల్కపేట రిజర్వాయర్లో మొత్తం 7 లక్షల 50 వేల చేపపిల్లలు పోసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని వెల్లడించారు. 80 నుంచి 100 ఎం ఎం సైజ్ ఉన్న 1,74, 674 చేప పిల్లలు పోశారు. మత్స్య కారులకు ఉపాధి కల్పించేందుకు కేజ్ కల్చర్, ఇతర విధానాలు అమలు చేస్తామని వివరించారు. ఈ ప్రాంత అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు. మల్కపేట రిజర్వాయర్ పనులను పూర్తి చేసి ఎల్లారెడ్డిపేట, కోనరావుపేట మండలంలోని గ్రామాల పొలాలకు సాగు నీరు విడుదల చేశామని గుర్తు చేశారు. మల్కపేట రిజర్వాయర్ పైకి వెళ్లే సీసీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.మత్స్య కార్మికులు ఆర్థిక అభ్యున్నతి..జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మల్కపేట జలాశయంలో 7 లక్షల 50 వేలకు పైగా చేప పిల్లలను విడుదల చేయడానికి సన్నాహాలు చేయడం జరిగిందని తెలిపారు. 100 శాతం సబ్సిడీతో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువుల్లో వచ్చే 10 రోజుల్లోగా చేప పిల్లలను విడుదల చేస్తామని అన్నారు. దీనికోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మత్స్య కార్మికులు ఆర్థిక అభ్యున్నతి సాధించడం కోసం ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, డీఏఓ అఫ్జల్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తూకం చేపట్టాలి



**రాయికల్ నవంబర్ (జనం సాక్షి ):**ఆహార ధాన్యాల అమ్మకంలో నిబంధనలతో కూడిన నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తూకం చేపట్టాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం రాయికల్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో మక్కల,వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. రైతులు పలు సమస్యలను మాజీ మంత్రి జీవన్ రెడ్డి దృష్టికి తీసుకురాగా అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎకరా 18 క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు నిబంధనలతో రైతులు నష్టపోతున్నారని ఎకరా 30 క్వింటాళ్లు దాన్యం కొనుగోలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రికి లేఖ రాశానని అన్నారు. ప్రభుత్వం పరిశీలించి 18 క్వింటాళ్ల నిబంధనను సడలించి ఎకరా 25 క్వింటాళ్లు కొనుగోలు చేపట్టాలన్న ప్రభుత్వ నిర్ణయంతో రైతులకు ఊరాట లభించిందన్నారు. ధాన్యం అమ్మేందుకు రైతులకు వేలు ముద్ర నిబంధనలతో కౌలు, వలస రైతులు ఇబ్బందులు పడతారని పాసుపుస్తకం, వ్యవసాయ శాఖ అధికారులు పంట సాగును పరిగణలోకి తీసుకొని ధాన్యం కొనుగోలు చేపట్టాలన్నారు. అకాల వర్షానికి నేలకొరిగిన,ధాన్యం తడిసిన స్థానిక కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్ట వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తే ఎకరా 10 వేల చొప్పున నష్టపరిహారం అందిస్తుందన్నారు. కొనుగోలు ప్రారంభమైనప్పటికీ తూకంలో జాప్యం జరుగుతుందని అధికారులు స్పందించి తక్షణమే తూకం చేపట్టాలన్నారు. మొక్కజొన్న కొనుగోలులో ఆహార ధాన్యాల్లో సగటు నాణ్యత ప్రమాణాలు మొక్కజొన్న 14 శాతం మ్యాచర్, 6శాతం ఫారెన్ మ్యాటర్ నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,నాయకులు కొయ్యేడి మహిపాల్, దాసరి గంగాధర్,తలారి రాజేష్,బత్తిని భూమయ్య, షాకీర్, జలంధర్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్ నిర్వాహకులతో మాట్లాడిన చైర్మన్ తలారి రాణి



**ముస్తాబాద్ నవంబర్ 3(జనం సాక్షి)**ముస్తాబాద్ మండల పోతుగల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి నర్సింలు మండలంలో ఉన్నటువంటి రైస్ మిల్ ఓనర్లతో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి వచ్చినటువంటి వరి ధాన్యాన్ని వెంటనే తీసుకోవాలి. కొనుగోలు సెంటర్ సిబ్బందికి సహకరించాలి ఇప్పటికే రైతులు వర్షాల వల్ల ఇబ్బందులకు గురవుతున్నారు కాబట్టి రైతులకు రైస్ మిల్ నిర్వాకులు సహకరించాలని కోరుతున్నారు

# రసవత్తరంగా కొనసాగిన గ్రామసభ



**పెద్ద కొడప్గల్ నవంబర్ 03 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలం కాటేపల్లి గ్రామంలో సోమవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2024-2025 సంవత్సరానికి సంబంధించి సామాజిక తనిఖీ గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభకు ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ హాజరు కాలేదు. సామాజిక తనిఖీ సిబ్బంది గ్రామంలో పూర్తి సర్వే చేయకుండానే గ్రామ సభ నిర్వహించినట్లు గ్రామస్తులు ఆరోపించారు. సోమవారం సాయంత్రం వరకు కూడా సర్వే నిర్వహిస్తామని తనిఖీ బృందం తెలిపారు. తనిఖీ సిబ్బంది మాట్లాడుతూ.. మస్టర్ లలో కొట్టివేతలు చేయడం జరిగిందని, సంతకాలలో తేడాను గుర్తించడం జరిగిందని, కొందరు కూలీలు పనికి హాజరైన రోజుల కంటే తక్కువ రోజులకు కూలి చెల్లించడం జరిగిందని తెలిపారు. గత నాలుగు సంవత్సరాల క్రితం చనిపోయిన వ్యక్తికి ఒకరోజు హాజరు వేసి కూలి చెల్లించడం జరిగిందని తెలిపారు. పని జరిగిన ప్రదేశంలో బోర్డులు ఏర్పాటు చేయలేదని, పని జరగకముందు, పని జరిగిన తర్వాత ఫోటోలు తీయలేదని తెలిపారు. 2023-2024 సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పథకంలో కొందరు కూలీలు పనిచేసిన డబ్బులు చెల్లించకపోవడంతో సామాజిక తనిఖీ మండలస్థాయి సమావేశంలో జిల్లా అధికారి కూలీలకు 33,0450 చెల్లించమని చెప్పిన నేటి వరకు చెల్లించలేదని తెలిపారు. కొందరు ఉపాధి హామీ కూలీలు మాట్లాడుతూ.. ఉపాధి హామీ పనికి వెళ్ళిన తమకు హాజరు వేయలేదని, పనికిరాని వారికి హాజరు వేసినట్లు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రదీప్, సిబ్బంది, ఉపాధి హామీ సామాజిక తనిఖీ బృందం, గ్రామస్తులు, కూలీలు పాల్గొన్నారు.

# జనావాసాల మధ్య బాణసంచా దుకాణాలు



**ఆర్మూర్, నవంబర్ 3 ( జనంసాక్షి):**ఆర్మూర్ పట్టణ కేంద్రంలో బాణసంచా దుకాణదారులు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. జనా వాసాల మధ్య టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసి విక్రయాలు సాగిస్తున్నారు. దీంతో ప్రమాదాలు సంభవిస్తే బాధ్యులు ఎవరు అనేది ప్రశ్నగా మిగిలింది.కొందరు దుకాణదారులు లైసెన్సులు లేకుండానే దర్జాగా కోట్ల వ్యాపారాన్ని సాగిస్తున్నారు.మరికొందరు లైసెన్సు అనుమతి మరోచోట తీసుకుని జనావాసాల మధ్య దుకాణాలు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున విక్రయాలు జరుపుతున్నారు.కొన్ని ఏండ్లుగా పెద్ద ఎత్తున బాణసంచా సరుకు నిల్వలు చేస్తున్న అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు.వీటిని తనిఖీ చేయాల్సిన పోలీస్, అగ్నిమాపక, రెవెన్యూ అధికారులు బడ వ్యాపారంపై ఉదాసిన వైఖరి చూపుతున్నారు.పట్టణానికి దూరంగా బాణసంచా దుకాణాలను తరలించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన తహసిల్దార్



**పెద్ద కొడప్గల్ నవంబర్ 03 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను తాహాసిల్దార్ అనిల్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి పరీ క్షల కోసం చక్కగా సన్నద్ధం అయ్యి మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఈ కార్యక్రవ ుంలో తాహాసిల్దార్ అనిల్ కుమార్, విద్యాశాఖ మండల అధికారి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.

# వరి ధాన్య కొనుగోలు కేంద్రం ప్రారంభం

మల్లాపూర్, నవంబర్03(జనం సాక్షి) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిర్పూర్ పరిధి లోని సిర్పూర్, లక్ష్మీపూర్, మొగిలిపేట్, నడికుడ, నడికుడ పల్లె మొత్తం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జువ్వాడి కృష్ణారావు మరియు మల్లాపూర్ ఏఎంసిచైర్మన్ అనతడుపుల పుష్పలత ప్రారంభించారు. అలాగే కొత్త ధాం రాజ్ పల్లి గ్రామంలో పాక్స్ ఆద్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పలత నర్సయ్య,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణ రావు లు కలిసి ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి,పాక్స్ సీఈవో భూమేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్దం.రాధ సుధాకర్ రెడ్డి ,పాక్స్ డైరెక్టర్ నారాయణ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బద్దం. నర్స రెడ్డి, నిగ. రవి,ఏలేటి లింగా రెడ్డి,ఉత్కం.హన్మంతు,రోండ్ల.రాజ రెడ్డి, పతకాల. కిరణ్,సురేష్,ఎల్లా రెడ్డి,నత్తి రాం, సిర్పూర్ సొసైటీ స్పెషల్ ఆఫీసర్ మోరపాక శ్రీనివాస్ మరియు సొసైటీ కార్యదర్శి మామిడి రాజేశ్వర్,మల్లాపూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ ఏలేటి జలపతి రెడ్డి,సొసైటీ పరిధి లోని వివిధ గ్రామాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# అత్తమామలు, భార్యపై దాడి కేసులో నిందితులకు జైలు శిక్ష, జరిమానా

## మెట్‌పల్లి కోర్టు కీలక తీర్పు.

**మల్లాపూర్, నవంబర్03 (జనంసాక్షి)**
కుటుంబ కలహాల నేపథ్యంలో అత్తమామలు మరియు భార్యపై దాడికి, బెదిరింపులకు పాల్పడిన కేసులో నిందితులకు మెట్‌పల్లి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎన్. అరుణ్‌కుమార్ గారు కఠిన శిక్ష విధించారు. నిందితులైన రంగు అశోక్ మరియు రంగు పూర్ణచందర్ ఒక్కొక్కరికి ఆరు నెలల సాధారణ జైలు శిక్షతో పాటు ?1000 చొప్పున జరిమానా విధిస్తూ సోమవారంరోజు తీర్పు ెలువరించారు. నిందితులు: 1 రంగు అశోక్ తండ్రి శంకరయ్య (వయస్సు 36 సం?), గోల్డ్‌స్మిత్, మల్లాతండ్రిపూర్ గ్రామం. 2 రంగు పూర్ణచందర్ తండ్రి శంకరయ్య (వయస్సు 30 సం?), గోల్డ్‌స్మిత్, మల్లాపూర్ గ్రామం. బాధితులు: దూరిశెట్టి శ్రీనివాస్ ( తండ్రి బుచ్చయ్య), దూరిశెట్టి భారతి ( భర్త శ్రీనివాస్), మల్లాపూర్.

కేసు పూర్వాపరాలు చూస్తే: 2021వ సంవత్సరం జూలై 15వ తేదీన, మల్లాపూర్‌కు చెందిన దూరిశెట్టి శ్రీనివాస్ మరియు అతని భార్య భారతిపై, అదే గ్రామానికి చెందింగ వారి సొంత అల్లుడు రంగు అశోక్ మరియు అతని సోదరుడు పూర్ణచందర్ దాడికి పాల్పడ్డారు. కొంత కాలంగా గల కుటుంబ కలహాల నేపథ్యంలో గర్భవతి అయిన అశోక్ భార్య రంగు మమత, పుట్టింటికి వచ్చి ఉండగా, నిందితులు అక్రమంగా దూరిశెట్టి శ్రీనివాస్ ఇంట్లోకి ప్రవేశించి ఆమెను బలవంతంగా తీసుకువెళ్లడానికి ప్రయత్నించారు. అడ్డుకున్న అత్త(దూరిశెట్టి భారతి ), మామ(దూరిశెట్టి శ్రీనివాస్ )లను అసభ్యకరంగా దూషించి, కొట్టి, చంపేస్తామని' బెదిరించారు. ఇట్టి సంఘటనపై దూరిశెట్టి శ్రీనివాస్ పిర్యాదు మేరకు మల్లాపూర్ పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసి, పటిష్టమైన దర్యాప్తు చేసి కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. ఈ సంఘటనపై దూరిశెట్టి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు మల్లాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి, పటిష్టమైన దర్యాప్తు తర్వాత కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. ఈ కేసు దర్యాప్తులో మరియు కోర్టులో నేరాన్ని సమర్థవంతంగా నిరూపించడంలో కృషి చేసిన అప్పటి మల్లాపూర్ ఎస్సై జి. రాజు నాయక్, కోర్టు కానిస్టేబుల్ బి. రాజేష్, మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) శ్రీ ప్రణయ్‌లను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, కుటుంబ సభ్యులపై హింసకు పాల్పడేవారిని చట్టం ఉపేక్షించదని, న్యాయం అందించడంలో పోలీసు వ్యవస్థ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు, ఈ తీర్పు కుటుంబ హింసకు పాల్పడే నేరస్థులకు గట్టి హెచ్చరిక అని మల్లాపూర్ ఎస్సై జి. రాజు పేర్కొన్నారు.



## సాయి ఆశ్రమంలోని దివ్యాంగ విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ వితరణ..

జమ్మికుంట, నవంబర్ 3 (జనం సాక్షి):
సైదాబాద్ మండల్ నల్లరామయ్య పల్లి గ్రామానికి చెందిన పోల్సాని రవీందర్రావు, సులోచన దంపతుల ప్రథమ పుత్రుడు పోల్సాని అజయ్ రావు లండన్ లో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్నాడు,తమ కుమారుడైన పోల్సాని అజయ్ రావు 31వ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం సాయి ఆశ్రమంలో ఉన్న 30 మంది మానసిక దివ్యాంగ విద్యార్థులకు కుట్టుకూలీ తో సహా 35 వేల రూపాయల విలువ గల రెండు జతల స్కూల్ యూనిఫార్మ్ దివ్యాంగ బాల, బాలికలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ ప్రెసిడెంట్ సూత్రపు బుచ్చి రాములు మాట్లాడుతూ సాయి ఆశ్రమంలోని దివ్యాంగ బాల బాలికలకు రెండు జతల బట్టలు వితరణ చేసిన పోల్సాని రవీందర్రావు, సులోచన దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వారిని శాలువాతో ఘనంగా సత్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ జాయింట్ సెక్రటరీ మహమ్మద్ పాషా, పేరెంట్స్ కమిటీ ట్రెజరర్ ఎస్ శాంత, పాఠశాల ప్రిన్సిపల్ బండారి రాజు, స్పెషల్ టీచర్స్ బుర్కపల్లి కోమలత,ఇల్లందుల రమ,కొత్తూరి మానస,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## డీసీఎఫ్ ఫార్మాట్ పై శిక్షణ

**పెద్ద కొడప్గల్ నవంబర్ 03 (జనంసాక్షి):**
మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు డీసీఎఫ్ ఫార్మాట్ నింపటం గురించి శిక్షణ ఇచ్చారు. యూడైస్ డీసీఎఫ్ ఫార్మాట్ ని ఎలాంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని విద్యాశాఖ మండల అధికారి ప్రవీణ్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు నాగనాథ్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్పిలు గోపాల్, రాములు, పవిత్రలు ఉన్నారు.



## ప్రమాదకరంగా మారిన ప్రధాన రహదారికి

# మరమ్మత్తులు చేయండి

**అధికారులను కోరిన బిజెపి బూత్ అధ్యక్షులు దొంత కరుణాకర్**

**చిగురుమామిడి అక్టోబర్3 (జనంసాక్షి):**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చిగురుమామిడి గ్రామ శివారులో ప్రధాన రహదారి కోతకు గురైందని,దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున అధికారులు సత్వరమే స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని బిజెపి పార్టీ చిగురుమామిడి బూత్ అధ్యక్షులు దొంత కరుణాకర్ సంబంధిత అధికారులను కోరారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ కొత్తపల్లి నుండి హుస్నాబాద్ కు వెళ్లే చాలా చోట్ల రోడ్డు వర్షాలకు ప్రమాదకరంగా మారిందని వెంటనే మరమ్మతులు చేపట్టే విధంగా సంబంధిత అధికారులను ఆదేశించాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరారు. ఏదైనా ప్రమాదం జరిగక ముందే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయడమే తమ లక్ష్యమని కరుణాకర్ స్పష్టం చేశారు.





# చిన్నపిల్లలపై తీవ్ర ప్రభావం : మానసిక సమస్యలతో చిన్నారులు

**ముస్తాబాద్ నవంబర్ 3 (జనంసాక్షి)**
నానమ్మలు,అమ్మమ్మలు చంటి పిల్లలను చంకనేసుకొని చందమామ రావే.. జాబిల్లి రావే..కొండెక్కి రావే.. గోరుముద్ద తేవే అంటూ చిన్నపిల్లలకు లాలి పాటలు పాడుతూ గోరుముద్దలు తినిపించే రోజులు పోయి ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు సెల్ ఫోను తోనే రోజులు గడుస్తున్నాయి. ఫోన్ చూపిస్తూ తినిపించటమే చిన్నపిల్లలకు పెద్ద శాపంగా మారింది. చిన్నపిల్లలు సెల్లు లేనిదే నిమిషం కూడా ఉండలేని పరిస్థితి నెలకొంది అంటే అతిశయోక్తి లేదు. పడుకునే ముందు కూడా ఫోను లేనిదే నిద్ర పట్టడం లేదంటే ఫోనుకు ఎంత కనెక్ట్ అయ్యామో పెద్దగా చెప్పనక్కర లేదు. దీంతో చిన్నపిల్లల ఎదుగుదల పై తీవ్ర ప్రభావం పడుతుంది. కాబట్టి బయటకు వెళ్లి ఆడుకునేలా పిల్లలను ప్రోత్సహించాలి. తల్లిదండ్రులు ఇంట్లో పనులకు అలవాటు చేస్తే పిల్లలు సెల్ ఫోనుకు దూరమయ్యే అవకాశా లుంటాయని నిపుణులు చెప్పే మాట. పిల్లల ఆరోగ్యం పై సెల్ ఫోన్, స్మార్ట్ ఫోన్ డిజిటల్ పరికరాల వలన తీవ్ర ప్రభావం పడుతోంది. దింతో చిన్నారుల్లో ఆరోగ్య సమస్యలు,మానసిక సమస్యలు తలెత్తి చదువులో వెనుకబడిపోతున్నారు. చాటింగ్,వీడియో గేమ్ లు ఆడుతూ ఉండడం వలన చదువుకు దూరం అయ్యే ప్రభావం ఎంతో ఉందని హెచ్చరించారు. కంటి సమస్యలు తలెత్తుతాయి సెల్ ఫోన్ తో పగలు,రాత్రి అంటూ తేడా లేకుండా వాడడం ఆలస్యంగా తినడం పడుకోడడం వలన కంటి సమస్యలు ఎక్కువగా వస్తున్నాయి. ప్రస్తుతం ఏ పిల్లలను చూసినా చిన్న వయసులోనే అద్దాలు పెట్టుకునే కనబడుతున్నారు. ఆన్లైన్ గేమ్స్ కు బానిసలై జీవితాలు నాశనంబెట్టింగ్ యాప్ ల ద్వారా తక్కువ సమయంలో డబ్బు సంపాదించాలని అత్యాశకు పోయి యువకులు ఆన్లైన్ గేమ్ లకు బానిసలై లక్షల రూపాలు పోగొట్టుకుని అప్పుల పాలై వారి జీవితాలను ఛిద్రం చేసుకుంటున్నారు. ఎక్కడో ఒకచోట ఆత్మహత్యలు కూడా చేసుకోవడం జరుగుతుంది. టీవీల్లో పేపర్ లలో మనం రోజు చూస్తూనే ఉన్నాం. ఆన్లైన్ గేమ్ లపై నిషేధం విధిస్తే మేలుపిల్లల భద్రత దృశ్య,బెట్టింగ్ యాప్ లు,ఆన్లైన్ గేమ్ లను నిషేధిస్తే కొంతమేర సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గించవచ్చని, అలాగే పిల్లల ముందు తల్లిదండ్రులు కూడా ఫోన్ లు వాడకుండా ఉండడమే ఉత్తమమని కొందరు తల్లిదండ్రుల తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

క్రీడల వైపు పిల్లల దృష్టి మళ్లించాలిస్మార్ట్ ఫోన్ లో అశ్లీల దృశ్యాలు, క్రైమ్,బెట్టింగ్ లు వంటి యాప్ ల వలన వారి ఆలోచన విధానం మారుతుంది. అందుచేత తొందరగా చెడుఅలవాట్లకుయువతఆకర్షితులవుతున్నారు. పిల్లల దృష్టి ని మైదానం వైపు మళ్లించేలా చొరవ తీసుకొని క్రీడల పట్ల ఆసక్తి పెంచి ఉల్లాసంగా ఉత్సాహంగా ఆటపాటలతో గడిపేలా చొరవ చూపుతూ యువతనే ముందు వరుసలో ఉండాలి. ఎలాంటి ఆటపాటలు లేకపోవడం చేత సెల్ ఫోన్ లో బందీలుగా మారుతున్నారు. చివరికి పాఠశాలల్లో హెూంవర్క్ ఇస్తే గూగుల్ పై ఆధారపడుతున్నారు. దీంతో సృజనాత్మకతను కోల్పోతున్నారు. తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలితల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ



వహిస్తే మేలు జరిగే అవకాశం ఉంది. సెల్ ఫోన్ వలన కలిగే అనార్థాల గురించి పిల్లలతో తరచూ చర్చిస్తూఉండాలి. పాఠశాల నుండి ఇంటికి రాగానే దగ్గరుండి హెూంవర్క్ చేయించాలి. ఉపాధ్యాయులు క్రమశిక్షణలో భాగంగా పిల్లలను మందలిస్తే,వారి ముందు తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై గొడవ చేయడం వలన విద్యార్థులు చెడు దారిలో వెళ్లే ప్రమాదం ఉంది. అలాగే తల్లిదండ్రులు స్మార్ట్ ఫోన్ వాడకుండా ఉంటే ఇంకా చాలా మంచిది. పిల్లల పట్ల ప్రతి కుటుంబంలో అప్రమత్తంగా గమనిస్తూ క్రమశిక్షణ అందించాలి. రాబోయే తరాలకు సన్మార్గం చూపాలి.